క్లుప్తంగా

పిఠాపురంలో రేపు పీజీఆర్ఎస్

పిఠాపురం: ప్రజా సమస్యల పరిష్కారం కోసం సోమవారం పిఠాపురం మున్సిపల్ గెస్ట్ హౌస్ వద్ద గల పాడా కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు పాడా పీడీ ఎ.చైత్ర వర్షిణి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. పిఠాపురం నియోజకవర్గానికి సంబంధించిన డివిజనల్, మండల స్థాయి అధికారులు అందరూ విధిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ సమస్యలపై ఫిర్యాదులు అందజేయాలని ఆమె కోరారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

కొత్తపల్లి: ప్రస్తుత వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ జి.రమణ తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ కుళాయి కలెక్షన్లు ఇచ్చినట్లు తెలిపారు. పలువురు కుళాయిలకు మోటార్లను బిగించడం వలన శివారు ప్రాంతాలకు తాగునీరు అందడం లేదన్నారు. ముఖ్యంగా కుళాయిల ట్యాప్‌లను తొలగించరాదన్నారు. దీనిపై పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా ట్యాంకులను నిర్మిస్తున్నట్లు తెలిపారు.

కూటమి కార్యకర్తలకే 'గోకులం' నిధులు


నేతల హరిబాబు

సామర్లకోట: కూటమి నేతలు, కార్యకర్తలకే గోకులం షెడ్ల సహాయ నిధులు కేటాయించారని కౌన్సిలర్ నేతల హరిబాబు ఆరోపించారు. పశువుల పెంపకం తెలియని, పశువులు లేని అనేక మందికి నిధులు మంజూరు చేశారన్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో కులమతాలు, పార్టీలకు అతీతంగా పథకాలు మంజూరు చేసినట్టు తెలిపారు. గోకులం షెడ్ల నిర్మాణంపై అధికారులు విచారణ చేసి అర్హులైన వారికి పథకాలు వర్తించేలా చూడాలన్నారు. భీమవరంలో రైతుగా గుర్తింపు పొందినా ఎటువంటి సహాయం లేదని ఆరోపించారు.

ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకోవాలి

కొత్తపల్లి: అర్హులైన ప్రతిఒక్కరూ ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ చిన్నారావు సూచించారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్నావారు ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకునేవారు ఇప్పటివరకూ ప్రభుత్వపరంగా ఇళ్ల స్థలం పొంది ఉండరాదని, విద్యుత్ మీటరు, ఇల్లు నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ రుణం పొంది ఉండరాదని తెలిపారు. అర్హులు గ్రామ సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్లను సంప్రదించాలని సూచించారు.

కల్వర్టు పనుల తనిఖీ


మఠం సెంటర్‌లో కల్వర్టు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజప్ప తదితరులు

సామర్లకోట: స్థానిక మఠం సెంటర్‌లోని కల్వర్టు పనులను శనివారం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప తనిఖీ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో పూడిక తీత పనుల్లో భాగంగా సుమారు నాలుగు నెలల క్రితం కాంట్రాక్టర్ కల్వర్టును కూల్చి వేసిన విషయం విదితమే. దీంతో కల్వర్టు ప్రమాదకరంగా మారింది. ఈ నేపథ్యంలో పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బలుసు వాసు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ అడబాల కుమారస్వామి, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ యార్లగడ్డ చిన్ని తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ వేదిక ప్రారంభం


పాండురంగ కల్యాణ వేదికలో పూజలు చేస్తున్న దాతలుల

తుని రూరల్: ఎస్.అన్నవరంలో కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో పాండురంగ కల్యాణ వేదికను శనివారం దాతలు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఏడు కుటుంబాలకు చెందిన దాతల విరాళాలతో పాండురంగ కల్యాణ వేదిక నిర్మించారు. ఈ వేదికలో ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు, వార్షిక, మాస కల్యాణాలు, గోదారంగనాథుల కల్యాణ మహోత్సవాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్తలు తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా అర్చకులు శాంతి హోమం నిర్వహించారు. ధర్మకర్తలు, దాతలు, భక్తులు పాల్గొన్నారు.

పుస్తకం.. ఓ మంచి నేస్తం

- గ్రంథాలయాల్లో వందల రకాల పుస్తకాలు
- వేసవి సెలవుల్లో విద్యార్థులు వినియోగించుకుంటే విజ్ఞానమే
- జూన్ 6 వరకూ వేసవి శిక్షణా శిబిరాలు


పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందిస్తున్న ఆర్డీఓ (ఫైల్)


పెద్దాపురం గ్రంథాలయంలో పుస్తకాలు పఠిస్తున్న విద్యార్థులు

పెద్దాపురం: పుస్తకం విజ్ఞానాన్ని అందిస్తుంది. మనకు తెలియని విషయాలను తెలియజేస్తుంది. మాటలు మాట్లాడిస్తుంది. మౌనాన్ని తరిమేసుస్తుంది. అన్నింటా మనల్ని అగ్రపథాన నిలుపుతుంది. అందుకే పుస్తకం ఓ మంచినేస్తం. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి. పుస్తక పఠనంతో బహుళ ప్రయోజనాలున్నాయి. వేసవి సెలవుల్లో విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకుంటే విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు.

ప్రతిరోజూ..

జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో అన్ని శాఖా గ్రంథాలయాల్లోనూ ఏప్రిల్ 28 నుంచి వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నారు. జూన్ ఆరో తేదీ వరకూ నిర్వహించే ఈ శిబిరాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకూ పలు అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ఐదు సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల లోపు విద్యార్థులు ఈ శిక్షణకు హాజరుకావచ్చు.

పలు అంశాల్లో శిక్షణ

వేసవి ప్రత్యేక శిబిరంలో భాగంగా గ్రంథాలయాలకు వచ్చే విద్యార్థులు, చిన్నారులతో పుస్తక పఠనం చేయిస్తారు. ఉదయం 10 గంటల వరకు కథలు వినడం, పుస్తక పఠనం, విన్న కథలు చెప్పించడం, చిత్రలేఖనం, కథనాలు, సృజనాత్మక కృత్యాలు చేయిస్తారు. పది నుంచి 11 గంటల వరకు లుడో, చెస్, పేపర్ ఆర్ట్, క్యారమ్స్ వంటి ఆటల్లో శిక్షణ ఇస్తారు. పదిహేనేళ్ల లోపు చిన్నారులు వేసవి సెలవుల్లో గ్రంథాలయాలను సందర్శించి పుస్తక పఠనంతో పాటు విజ్ఞానాన్ని పెంపొందంచుకునేందుకు శిబిరాలు దోహదపడతాయి. విద్యార్థుల్లో సృజనాత్మకత నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు.

నియోజకవర్గంలో..

నియోజకవర్గ పరిధిలోని పెద్దాపురం, సామర్లకోట పట్టణాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో రెండు వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నారు. గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి వేసవిలోనూ విద్యార్థుల కోసం ఈ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు గ్రంథాలయ వారోత్సవాల్లోనూ పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఇప్పుడు వేసవి శిక్షణా తరగతుల్లో క్విజ్, ఆటలు, పాటలు, సృజనాత్మక అంశాలపై పలు పోటీలు నిర్వహిస్తున్నారు. విజేతలకు శిక్షణా శిబిరం ముగింపు రోజున బహుమతులు ప్రదానం చేస్తారు.

పుస్తక పఠనంతో పరిజ్ఞానం



విద్యార్థులు పుస్తక పఠనం చేయడం ద్వారా విజ్ఞానం లభిస్తుంది. ప్రస్తుతం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో వేసవి ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నాం. ఐదు నుంచి పదిహేనేళ్ల లోపు చిన్నారులు హాజరుకావచ్చు. పుస్తక పఠనం, కథలు వినడం, ఆటలు, ఇలా ఎన్నో అంశాలు నేరిప్తాం. విజ్ఞానంతో పాటు సృజనాత్మకతను పెంపొందించుకోవచ్చు. గ్రంథాలయంలో వందల రకాల పుస్తకాలున్నాయి.

– పాలంకి నాగరాజు, గ్రంథాలయాధికారి, పెద్దాపురం

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి



గొల్లప్రోలులో ఆందోళన నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నాయకులు

పిఠాపురం: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, సీఎంఆర్, కొనుగోలు, ఈ–క్రాప్ నమోదు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గొల్లప్రోలు తహసీల్దార్ కార్యాలయం వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఏఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, జిల్లా నాయకులు డి.నారాయణమూర్తి ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీఆర్‌సీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజబాబు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక అన్నదాతలు నష్టపోతున్నారన్నారు. జిల్లాలోని రైస్ మిల్లర్లు సిండికేట్‌గా ఏర్పడి తక్కువ ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులను దోపిడీకి గురి చేస్తున్నారని విమర్శించారు. చాలాచోట్ల రైతులు ఈ–క్రాప్ నమోదు చేసుకోకపోవడం, అవగాహన లేమితో తక్కువ ధరకే దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా లేకపోవడాన్ని అదనుగా చూసుకుని మిల్లర్లు రైతులను దోచుకుంటున్నారని విమర్శించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం, జిల్లాలో రైతులకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. తక్షణమే పవన్ కల్యాణ్ రైతుల సమస్యలపై దృష్టి సారించాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) నాయకులు డొక్కులూరి సంగీత, రెడ్డి దుర్గాదేవి, పారిశుధ్య కార్మికుల సమాఖ్య కన్వీనర్ బొచ్చ యేసు, ఏఐఎఫ్టీయూ, ఏపీఆర్‌సీఎస్ నాయకులు గుడాల చార్లెస్, బల్ల సోమరాజు, వేగిశెట్టి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలల పరిరక్షణ కమిటీల ఏర్పాటుకు చర్యలు


సమావేశంలో మాట్లాడుతున్న పిఠాపురం ఐసీడీఎస్ సీడీపీఓ దుర్గాదేవి

పిఠాపురం: బాలల పరిరక్షణ కమిటీల ఏర్పాటుకు గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని పిఠాపురం ఐసీడీఎస్ సీడీపీఓ దుర్గాదేవి సూచించారు. జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ అధికారి కె.విజయ కుమారి ఆదేశాల మేరకు పిఠాపురం ఐసీడీఎస్ ఆఫీస్‌లో శనివారం నియోజకవర్గ పరిధిలోని గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులకు గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకుండా వివాహం చేస్తే దాన్ని బాలల్య వివాహంగా పరిగణించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైతే బాల్య వివాహాలను ప్రోత్సహిస్తారో, సహకరిస్తారో వారికి బాల్య వివాహ నిషేధిత చట్టం 2006 ప్రకారం రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా, ఫోక్సో చట్టం సెక్షన్ 4(ఐ) 4 (ఐఐ) ప్రకారం 10 సంవత్సరాల నుంచి 20 సంవత్సరాల వరకూ జైలు శిక్ష పడుతుందన్నారు. ఈ చట్టాన్ని గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ తెలుసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడైనా బాల్య వివాహం జరిగితే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, 181, 112 టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. గ్రామ స్థాయిలో సర్పంచ్ అధ్యక్షతన బాల్య వివాహాల నిరోధక, పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ బి. శ్రీనివాస్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

6 నుంచి భావనారాయణ స్వామి కల్యాణోత్సవాలు



కాకినాడ రూరల్: సర్పవరం గ్రామంలో వేంచేసి ఉన్న రాజ్యలక్ష్మి సమేత భావనారాయణ స్వామివారి కల్యాణ మహోత్సవాలు ఈ నెల 6 నుంచి ప్రారంభమవుతున్నట్టు ఆలయ కార్య నిర్వాహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ తెలిపారు. కల్యాణోత్సవ వివరాలను శనివారం ఆయన మీడియాకు వివరించారు. 8న రాత్రి స్వామి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తామని, 14న తెప్పోత్సవం జరుగుతుందన్నారు.

కల్యాణోత్సవ వివరాలు ఇలా..

- మంగళవారం ఉదయం 6 గంటలకు మూలమూర్తులకు పంచామృతాభిషేకం, పెళ్లి కుమారుడు చేయడం, సాయంత్రం అంకురార్పణ, ధ్వజారోహణ, రాత్రి 7 గంటలకు గరుడ పొంగలి ప్రసాద వితరణ.
- 7న ఉదయం నిత్య విశేష పూజ, నిత్య హోమం, బలిహరణ, సాయంత్రం తిరు వీధి ఉత్సవం.
- 8న ఉదయం నిత్య పూజ, నిత్య హోమం, బలిహరణ, ఏకాదశి తులసి పూజ, సాయంత్రం 6 గంటలకు తిరువీధి ఉత్సవం, రాత్రి 8 గంటలకు ఎదురు సన్నాహం, 9 గంటలకు కల్యాణోత్సవం ప్రారంభం
- 9న ఉదయం నిత్య పూజ, నిత్య హోమం, సాయంత్రం కల్యాణ భావనారాయణ స్వామివారికి గ్రామోత్సవం, కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు.
- 10న ఉదయం నిత్య పూజ, నిత్య హోమం, సాయంత్రం సదస్సు మహోత్సవం, పండిత సత్కారం కార్యక్రమం, అనంతరం తిరువీధి ఉత్సవం సాంస్కృతిక కార్యక్రమం.
- 11న ఉదయం నిత్య పూజ, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు.
- 12న ఉదయం నిత్య పూజ, హోమం మహా పూర్ణాహుతి, సముద్రం వద్ద చక్రస్నానం.
- 13న ఉదయం ఉత్సవమూర్తులకు పంచామృతాభిషేకం, రాత్రికి శ్రీపుష్పయాగం.
- 14న సాయంత్రం ముక్తికా సరస్సులో స్వామివారికి తెప్పోత్సవం.

200 రోజులు పని దినాలు కల్పించాలి



కొత్తపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న రైతు కూలీ సంఘం, కార్మిక సంఘాల ప్రతినిధులు

కొత్తపల్లి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని ఏపీఆర్‌సీఎస్ జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజాబాబు డిమాండ్ చేశారు. మే డే వారోత్సవాల్లో భాగంగా ఆంధ్రపదేశ్ రైతు కూలీ సంఘం, అఖిల భారత కార్మిక సంఘాల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఊర చెరువు సెంటర్‌లో ఏపీఆర్‌సీఎస్ జెండాను ఎగురవేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజాబాబు మాట్లాడుతూ చికాగో నగరంలో అమరవీరుల రక్తంలో తడిచిన ఎర్రజెండా కార్మికుల పతాకంగా మారి పేదలకు, శ్రమజీవలకు అండగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో కుంచే అంజిబాబు, డి.నారాయణమూర్తి, బొత్సా ఏసు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పలు అంశాలపై శిక్షణ


వేసవి శిక్షణ తరగతులకు హాజరైన విద్యార్థులు

పెద్దాపురం: పుస్తక పఠనంతో విద్యార్థులకు మరింత విజ్ఞానం చేకూరుతుందని గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు అన్నారు. వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా పెద్దాపురం శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు శనివారం పుస్తక పఠనం, కథలు చదవడం, బొమ్మలు వేయడం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఈ శిక్షణా తరగతులు ఎంతగానో దోహదపడతాయన్నారు. గ్రంథాలయాల్లో నిర్వహించే వేసవి శిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు జి.వెంకట్రావు, పి.లచ్చబాబు విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సింగం బుల్లియ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్ కార్యాలయం పరిశీలన


నూతన తహసీల్దార్ కార్యాలయంలో పూజలు చేసిన అధికారులు

సామర్లకోట: స్థానిక తహసీల్దార్ నూతన కార్యాలయాన్ని మండల అధికారులు శనివారం పరిశీలించారు. స్థానిక మండల ప్రజా పరిషత్తు కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ కార్యాలయం నిర్వహిస్తున్నారు. ఆ కార్యాలయం శిథిల స్థితికి చేరుకోవడంతో ఎమ్మెల్యే రాజప్ప సూచనల మేరకు బలుసులపేట అల్లూరి సీతారామరాజు పార్కు వద్ద ఉన్న ఐసీడీఎస్ భవనంలోకి మార్చు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు జిల్లా కలెక్టరు భవన మరమ్మతులకు నిధులు మంజూరు చేయడంతో పనులు పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధమైంది. శనివారం మంచి రోజు కావడంతో తహసీల్దార్ కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి దంపతులు కార్యాలయాన్ని పరిశీలించి పూజలు చేశారు. ఈ నెలలో రెవెన్యూశాఖా మంత్రి తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించిన తరువాత కార్యాలయం మార్పు చేయడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. నూతన తహసీల్దార్ కార్యాలయం చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.హిమామహేశ్వరి, మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్య, మండల సర్వేయర్ పి.సీతారామచార్యులు, డిప్యూటీ తహసీల్దార్ పద్మజారెడ్డి, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ ఆర్.శ్రీనివాసు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విశ్రాంత రైల్వే ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం



గురువులను సత్కరించిన విశ్రాంత రైల్వే ఉద్యోగుల కుమారులు

సామర్లకోట: రైల్వేలో 1970లో పని చేసిన ఉద్యోగుల కుమారుల అపూర్వ కలయిక ఏర్పాటు చేసుకొని అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. స్థానిక నీలమ్మ చెరువు గట్టుపై ఉన్న లయన్స్ క్లబ్ భవనంలో శనివారం పూర్వ రైల్వే ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. స్థానికులు, రైల్వే ఉద్యోగుల గురువులైన గోపాలాచారి, శ్రీరామచంద్రమూర్తి, సత్యనారాయణ విశ్రాంత ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇప్పటివరకూ విశ్రాంత ఉద్యోగుల కుమారుల ఆత్మీయ కలయిక చూడలేదని, కార్యక్రమం ఘనంగా జరగడంతో ఆనందంగా ఉందన్నారు. ఉపాధ్యాయులుగా ఉద్యోగ విరమణ చేసిన తరువాత ప్రతిరోజు సాయంత్రం ఒక గంట రైల్వే స్టేషన్ ఫ్లాట్‌ఫాంపై గడిపిన రోజులను శ్రీరామచంద్రమూర్తి గుర్తు చేసుకున్నారు. ఈ కలయికను ఏర్పాటు చేసిన రైల్వే విశ్రాంత ఉద్యోగులు సుబ్బారావు, కర్రి శ్రీను, ఆదినారాయణ, సూరి బాబులను అభినందించారు. కార్యక్రమంలో రైల్వే ఎంప్లాయిస్ సంఘ గౌరవాధ్యక్షుడు కేవీవీ రావు, ఎస్ఎస్ అనంతలక్ష్మి పాల్గొన్నారు.

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లు రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం – న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా – సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య – బెంగళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి – బెంగళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి – చెన్నై సెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నై సెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి – తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచ్చి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రాగచ్చి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లాం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ్-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్‌బాద్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్‌కోయిల్	గురు	16-28	16-30
12839	హౌరా-చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16-29	16-30
17210	కాకినాడ-బెంగుళూరు	ప్రతి రోజు	17-38	17-40
15906	డిబ్రూఘర్-కన్యాకుమారి	సోమ	17-54	17-55
17015	భువనేశ్వర్-సికింద్రాబాద్	ప్రతి రోజు	19-03	19-05
12737	కాకినాడ-లింగంపల్లి	ప్రతిరోజు	19-33	19-35
12727	విశాఖ-హైదరాబాద్	ప్రతి రోజు	19-53	19-55
20803	విశాఖ- గాంధీధాం	గురు	20-23	20-25
20819	పూరి- ఓఖా	ఆది	20-23	20-25
12861	విశాఖ-కాచిగూడ	ప్రతి రోజు	20-59	21-00
22801	విశాఖ- చెన్నై	శుక్ర	21-18	21-20
12783	విశాఖ-సికింద్రాబాద్	ఆది	21-18	21-20
22869	విశాఖ-చెన్నై	సోమ	21-18	21-20
12898	భువనేశ్వర్-పుదుచ్చేరి	మంగళ	21-18	21-20
22879	భువనేశ్వర్-తిరుపతి	శని	21-38	21-40
22871	భువనేశ్వర్-తిరుపతి	ఆది	21-38	21-40
17244	రాయగడ-గుంటూరు	ప్రతి రోజు	22-39	22-40
18189	టాటానగర్-ఎర్నాకుళం	గురు,ఆది	22-33	22-35
12739	విశాఖ-సికింద్రాబాద్	ప్రతి రోజు	22-54	22-55